RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 27 పేజీలు: 04 శనివారం 12 జూలై 2025

# రామచంద్రావుకి బిజెపి అధ్యక్ష పదవా

## అభ్యంతరం వ్యక్తం చేసిన డిప్యూటీ సిఎం భట్టి




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'హెచ్‌సీయూలో రోహిత్ వేముల ఆత్మహత్యకు రామచందర్ రావు కారణం. ఆయనకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవితో రివార్డు ఇచ్చారు. బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకాన్ని పునరాలోచన చేయాలి. రోహిత్ వేముల ఆత్మహత్యకి కారణమైన సుశీల్ కుమార్‌కి ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం ఇచ్చారు. ఇది వ్యవస్థాగత హత్య. ఏబీవీపీ నాయకులతో కలిసొచ్చి రామచందర్ రావు ధర్నా చేశారు.ఢిల్లీ నుంచి రామచందర్ రావు పెద్ద ఎత్తున ఒత్తిడి చేసి రోహిత్ వేములను డిస్మిస్ చేయించారు. దేశ ద్రోహం కేసులు పెట్టించారు. ఈ వేధింపులకు వ్యతిరేకంగా రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని రాహుల్ గాంధీ ఆదేశించారు. రోహిత్ వేముల కేసును రీ ఓపెన్ చేస్తున్నాం. కోర్టు అనుమతి కోసం అభ్యర్థన పెట్టాం. దోషులకు తగిన శిక్షలు పడాలి. ప్రతీ ఒక్కరూ ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి ఉండాలి. వివక్ష ఉండకూడదు' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# మాతృభాష అమ్మ హిందీ భాష పెద్దమ్మ

మన సాక్షి గొంతుక డెస్క్ మన మాతృభాష అమ్మ అయితే మన పెద్దమ్మ భాష హిందీ . విద్యా, వైద్యం, వ్యాపారం, ఉపాధి రంగాల కోసం భాషలు మడలికాలు అవధులను చేయించుకుంటూ వెళ్లిపోతున్నాయి. ఇలాంటి సమయంలో హిందు వద్దు అనుకోవడం వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేసినట్లు అవుతుంది అంటూ పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు".ప్రజెంట్ పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మనం హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోయినట్లు కాదు . మనం మరింత బలపడడం అంటూ పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు



# రేషన్ కార్డుల నిరంతర జారీ

మన సాక్షి గొంతుక డెస్క్ కొత్త రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు.దాదాపు 5 లక్షల కొత్త కార్డులు ఇస్తున్నామని చెప్పారు. కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని వెల్లడించారు.



# భారత్ నష్ట పోయినట్లు ఒక్క ఫొటో చూపించండి



మన సాక్షి గొంతుక డెస్క్ ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు.పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు.

# మహిళలకు సబ్సిడీ ఎలక్ట్రిక్ వాహనాలు



మన సాక్షి గొంతుక డెస్క్ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ కార్యక్రమం దూసుకుపోతోంది. మెప్మాతో ర్యాపిడో  ను అనుసంధానం చేసి పథకాన్ని అమలు చేస్తున్నారు. బైక్‌లు, ఆటోలు నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం కొందరికి స్కూటీలు, మరికొందరికి ఆటోలు పంపిణీ చేసింది. ఈ పైలెట్ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రధాన నగరాల్లో నడుస్తోంది. ఉదాహరణకు తీసుకుంటే, విజయవాడ, విశాఖపట్నంలో 400 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి మరింతమందిని ర్యాపిడో నెట్‌వర్క్‌లో చేర్చాలని భావిస్తున్నారు.

# రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ ఆమోదం

మన సాక్షి గొంతుక డెస్క్ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు బీజేపీ బిగ్ షాకిచ్చింది. కొన్ని రోజుల క్రితం ఆయన బీజేపీకి రాజీనామా చేయగా.. తాజాగా ఆయన రాజీనామాను బీజేపీ జాతీయ అధిష్టానం ఆమోదించింది.బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ నేషనల్ సెక్రటరీ అరుణ్ సింగ్ పేరుతో ఈ ప్రకటన విడుదలైంది. రాజీనామా సందర్భంగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను ప్రకటనలో తప్పుపట్టారు. అవి పూర్తిగా అసంబద్ధమైనవని స్పష్టం చేశారు.



# జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలి



మన సాక్షి గొంతుక డెస్క్ జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేడు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరు అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివఅద్ధి కూడా తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

# విశాఖలో 'అల్లు అర్జున్' మల్టీప్లెక్స్

మన సాక్షి గొంతుక డెస్క్ విశాఖపట్నంలోని ఇనార్బిట్ మాల్ కొద్దిరోజుల్లో ఓపెన్ కానుంది. విశాఖ నగరానికి సరికొత్త అట్రాక్షన్ ఇనార్బిట్ మాల్ కానుంది. ఇనార్బిట్ మాల్ నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు ఆ యాజమాన్యం చకచకా అడుగులు వేస్తోంది

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 12 జూలై 2025

# బీసీల శకం ప్రారంభమైంది

### 42 శాతం రిజర్వేషన్ కోసం ఐక్య పోరాటం చేయాలి  ధూళిపాళ ధనుంజయ నాయుడు



శంషాబాద్, జులై 12(మన సాక్షి గొంతుకతెలంగాణలో బీసీలకు చారిత్రాత్మక అవకాశాలు సృష్టించబడుతున్నాయని, ఇది నిజమైన బీసీ శకం ప్రారంభమైందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం శంషాబాద్‌లో బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీ సామాజిక చైతన్యం ఊపందుకుంటోందని చెప్పారు.బీసీ కుల గణన, రిజర్వేషన్ బిల్లు %-% సమితి విజయంతెలంగాణ ప్రభుత్వం శాసనసభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపించిందని, కేంద్రంలో ఉన్న బీజేపీ నేతలు ఆ బిల్లుకు ఆమోదం తీసుకొచ్చేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ కుల గణన, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం, ఎమ్మెల్సీ నియామకాలలో బీసీలకు ప్రాధాన్యం తదితర అంశాలు బీసీ హక్కుల సాధన సమితి తపన ఫలితమేనన్నారు.రిజర్వేషన్ లేకుంటే ఎన్నికలే జరగవుసెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని సమితి హర్షిస్తున్నదన్నారు. బీసీలకు రిజర్వేషన్ అమలు కానిచో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఐక్యంగా ఉద్యమంలోకి దిగుతాయని హెచ్చరించారు.బీసీ నాయకుల సమాఖ్య సమావేశంఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కేతరాజు నరసింహ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య కార్యనివేదికను ప్రవేశపెట్టారు.సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జే ఆనంద్ గౌడ్, రాములు గౌడ్, జిల్లా కోశాధికారి పొన్నాడి శ్రీనివాస్, కుంచాల సౌజన్య, మారే బోయిన నరేందర్, సదానంద గౌడ్, పడమటి వెంకటయ్య, దేరంగుల శంకర్, రాపోలు రమేష్, బండారి రేణుక, కొండే బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# వెలుగిచూసిన కళ్లు  వెలిగిన ఆశలు

## కల్వకుర్తిలో ఏడురోజుల పాటు ఉచిత కంటి వైద్య శిబిరం

### 6000 మందికి పరీక్షలు  110 మందికి విజయవంతమైన శస్త్రచికిత్సలు



కల్వకుర్తి, జూలై 11 (మన సాక్షి గొంతుక):"కళ్లు బాగా కనిపించడం కన్నా గొప్ప దైవానుగ్రహం లేదని" అంటారు. అలాంటి కంటి చూపు కోల్పోతూ అంధకారంలో ఉన్న వారికి వెలుగును చూపించేందుకు కల్వకుర్తిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ఆశాజనక ఫలితాల దిశగా సాగింది.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, చెన్నైకి చెందిన శంకర నేత్రాలయ వైద్య బృందం కల్వకుర్తిలోని %జఖ=% ఫంక్షన్ హాల్లో ఏడురోజుల పాటు కంటి వైద్య శిబిరం నిర్వహించింది. ఈ శిబిరానికి కల్వకుర్తి నియోజకవర్గం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.విశేష స్పందనఈ ఏడురోజుల్లో మొత్తం 6000 మందికి పైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించగా, 4500 మందికి కంటి పరీక్షలు నిర్వహించారనీ, 2800 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారని నిర్వాహకులు తెలిపారు.కంటి శుక్లాలు (కాటరాక్ట్) ఉన్న 170 మంది పేషెంట్లను ఎంపిక చేసి, వీరిలో ఇప్పటివరకు 110 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు చేసినట్టు పేర్కొన్నారు. మిగతా పేషెంట్లకు సోమవారం వరకు ఆపరేషన్ల ప్రక్రియ కొనసాగనుంది.ఒక్కరోజే 1200 మంది హాజరుశిబిరంలోని చివరి రోజైన శుక్రవారం ఒక్కరోజే 1200 మంది కంటి పరీక్షల కోసం హాజరయ్యారు. వీరిలో 800 మందికి కంటి పరీక్షలు పూర్తయ్యాయి. అలాగే 550 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఒక్క కంట్లో పూర్తిగా చూపు పోయింది. బిడ్డలు కూడా బాధపడ్డారు. ఇప్పుడు ఆపరేషన్ తర్వాత స్పష్టంగా కనిపిస్తోంది. మా జీవితాన్ని మార్చినట్టు ఉంది. సుంకిరెడ్డి గారికి కృతజ్ఞతలు చెప్పడానికి మాటలు రావట్లేదు.డాక్టర్లు మనసారా సేవలో శంకర నేత్రాలయ వైద్య బృందానికి చెందిన సీనియర్ కంటి నిపుణుడు మాట్లాడుతూ.. "ఇన్ని రోజులు ఇక్కడ పని చేసినా అలసట అనిపించలేదు. ఎందుకంటే ప్రతి పేషెంట్ కొత్త వెలుగు చూస్తున్నాడు. అందుకే ఈ సేవ చాలా విలువైనదిగా భావిస్తున్నాం."సేవలో ముందుండే నేతకల్వకుర్తి నియోజకవర్గంలోనే కాక, రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాల్లో ముందుండే నేతగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గుర్తింపు పొందుతున్నారు. విద్య, ఆరోగ్యం, యువత శ్రేయస్సు కోసం అనేక సేవా కార్యక్రమాలను ఐక్యత ఫౌండేషన్ ద్వారా కొనసాగిస్తున్నారు.సేవలో సహకరించినవారు.ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శేఖర్, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు విశేషంగా కృషి చేశారు.



## స్థానిక సంస్థల్లో వికలాంగులకు
# రిజర్వేషన్లు కల్పించాలి...

ఖిల్లా ఘన్పూర్ మండల్ జులై 11(మన సాక్షి గొంతుక :) స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి బృందం సచివాలయంలో ముఖ్యమంత్రి ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ ను కలిసింది బృందంలో రాష్ట్ర చైర్మన్ షఫీ మొహమ్మద్ ఖాన్ ఎన్ పి ఆర్ డి ఇండియా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్ చైర్మన్ ధైనం పల్లి మల్లికార్జున్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త యాదగిరి గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ శబరి చావ్లా విజయసింహారెడ్డి తదితరులు ఉన్నారు సుమారు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్యం కల్పించడం గురించి ఇప్పటికీ అమలు చేస్తున్న రాజస్థాన్ చతిస్గడ్ తమిళనాడు రాష్ట్రాల నిబంధనలు చట్టాలు అమలు విధానాలను వివరంగా ఓ ఎస్ డి కి ప్రతినిధి బృందం వివరించింది ఈ సందర్భంగా ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ చర్చించిన అన్ని అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు అంతేకాక ఈ అంశంపై పరిశీలించి పూర్తిస్థాయి నివేదికను సమర్పించాల్సిందిగా వికలాంగుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ను కోరారు స్థానిక సంస్థలు ఎన్నికల్లోపే ప్రక్రియను పూర్తి చేయాలని ప్రతినిధి బృందం కోరింది.

## నిరుద్యోగ యువతకు త్రినేత్ర ఫౌండేషన్
# ఫౌండర్ పరమేశ్వరి శుభవార్త






శంషాబాద్, జూలై 11(మన సాక్షి గొంతుక)రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కోసం త్రినేత్ర ఫౌండేషన్ ఫౌండర్ మడపటి పరమేశ్వరి శుభవార్త అందించారు. శంషాబాద్‌లో ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు మల్లికా గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ పరమేశ్వరి, నరేందర్ ప్రకటించారు.ఒక్కరోజే 2000 ఉద్యోగాలు.. యువత సద్వినియోగం చేసుకోవాలిఈ మేళాలో 50కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ, ఫార్మా, నర్సింగ్ అర్హతలతో ఉన్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని,ఉపయోగించుకోవచ్చని చెప్పారు. యువత ప్రతిభను గుర్తించి వారికి తగిన ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మాజి మంత్రి సబితా, కార్తిక్ రెడ్డి చేతుల మీదుగా జాబ్ మేళా ప్రారంభం,ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ప్రారంభించనున్నారని నిర్వాహకులు తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేకుండా, నేరుగా జాబ్ మేళా ప్రాంగణానికి వచ్చి ఇంటర్వ్యూలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

## బండి సంజయ్
# పుట్టినరోజు సందర్భంగా



ముస్తాబాద్ మన సాక్షి గొంతుతో ప్రతినిధి ఈ రోజు భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రియతమ నాయకులు బండి సంజయన్న పుట్టిన రోజు సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది..



## అగ్రకులాల దిశగా చట్టసభలు..!
## బీసీలకు మాత్రం గ్రామ పంచాయితీలు?

హైదరాబాద్, జూలై 11(మన సాక్షి గొంతుక:"బీసీలను చట్టాల దిశగా నడిపించాల్సిన బదులు... చట్టాల నుంచి కట్టేసే ప్రయత్నం చేస్తే మేం చూస్తూ ఊరుకోమా!" అంటూ బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ తీసుకొచ్చిన కొత్త రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆయన మీడియా సమావేశం నిర్వహించి, బీసీలతో జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి తెలియజేశారు.చట్టాలు చేయలేని రిజర్వేషన్లతో బీసీలకు ఏ ప్రయోజనం..?"వీరు తెచ్చిన రిజర్వేషన్లు బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్‌కి రాని రిజర్వేషన్లు. అధికారంలోకి వచ్చాక బీసీలకు న్యాయం చేస్తామన్న వాళ్లు చివరికి స్థానిక సంస్థలకే పరిమితం చేస్తారా? ప్రజాప్రతినిధిగా కాకుండా అధికారుల గుప్పిట్లో ఉండే పదవులే ఇవన్నీ. బీసీలు జాగృతమవ్వాలి - బీఎస్పీతో శక్తికేసవాలి"ఇప్పటికైనా బీసీ సోదరులు మేలుకోలి. కాంగ్రెస్, బీజేపీ లాంటి అగ్రకుల పార్టీల మోసాలను తిప్పికొట్టాలి. బీసీల వంతు మాటను పార్లమెంట్‌లో, అసెంబ్లీలో వినిపించాలంటే బీఎస్పీనే ప్రత్యామ్నాయం. మనం మనమే సిద్ధం అవ్వాలి, మన కౌశల్యం చూపించాలి. లేదంటే మన భవిష్యత్తు మళ్ళీ అగ్రకులాల నిర్ణయాలకే ఆగిపోతుంది" అని ఆయన హితవు పలికారు.


# తీవ్రంగా ఖండిస్తున్నాం.



ముస్తాబాద్ మన సాక్షి గొంతు ప్రతినిధి ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా ముస్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డబ్బేడా రాజు పాల్గొన్నారు. బొంపెల్లి సురేందర్ రావు మాట్లాడుతూ : "ఏపీ మంత్రి" నారా లోకేష్ కి తెలంగాణ లేని భారత దేశ చిత్రపటాన్ని ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్ బహుకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు11 సంవత్సరాలుగా భారత దేశంలో నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రాన్ని - ఎంతో గొప్పగా పాలించడం దానికి భారతదేశంలోనే పల్లె ప్రగతి కార్యక్రమానికి దేశం మొత్తం 32 అవార్డులు ప్రకటిస్తే - ఒక తెలంగాణ రాష్ట్రానికి 19 పథకాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది ఇలాంటి అనేక కార్యక్రమలతో దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని కేసీఆర్ నాయకత్వంలో "శేభాష్"అని కేంద్రంతో అని పించుకున్న, రాష్ట్రం "తెలంగాణ"- అలాంటిది భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించినది " ఏపీ బీజేపీ అధ్యక్షుడు - తెలంగాణ లేని భారతదేశ చిత్రపటాన్ని- ఏపీ మంత్రి కి ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రం అంటే బిజెపి వారికి ఎలాంటి కక్ష ఉంది అనేది ప్రజలు అందురు గమనించాలని - కోరుచూ- ఈ చర్యను ముస్తాబాద్ మండల బీ ఆర్ఎస్ పార్టీ పక్షణ తీవ్రంగా ఖండిస్తున్నాం.

## పుట్టు చీర పుష్పలంకరణ కార్యక్రమం
# పాల్గొన్న..పగిడాలా శ్రీనన్న





ఖిల్లా ఘన్పూర్ మండల్ జూలై 11 ( మన సాక్షి గొంతుక : కొల్లాపూర్ మండల్ నాగ్రాపూర్ గ్రామంలో పెబ్బేటి మమత మల్లేష్ కుమార్తెల పుష్పాలంకరణ పుట్టి చీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ప్రజా వైద్యుడు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ గుగ్రపు గడ్డి గోవుల ఎల్లయ్య పెద్దకొత్తపల్లి మత్స్య సహకార సంఘం మండల్ అధ్యక్షుడు పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు మౌలాలి కుర్మయ్య రామ స్వామి యాదవ్ రాంపురం తాళ్ల కృష్ణ పాన్గల్ మండలం జెమినీ కుర్మయ్య గుగ్రపు మౌలాలి కిరణ్ ఎద్దుల స్వాములు చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక



# చెరువులను నింపుతాం





మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేటగోదావరి జలాలతో చెరువులను కుంటలను డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్రెడ్డి చొరవతో నింపుతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు అన్నారు.శుక్రవారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామం వద్ద గల గోదావరి పైపు లైన్ డెలివరీ పాయింట్ నుండి బండనాగారం గ్రామ చెరువు, కుంటలకు గల కాలువను మరమ్మత్తు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురియక చాలా మంది రైతులు నార్లు పోసి వరుణ దేవుని కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. డెలివరీ పాయింట్ నుండి కాలువ మరమ్మత్తు పనులకు పలువురు నాయకులు, రైతులు కలిసి రూ.50 వేలను జమ చేసి ఖర్చు చేస్తున్నామని తెలిపారు,ఇందుకు గానూ ఇరు గ్రామాల రైతుల సహకారం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ చల్ల సురేందర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీధర్రెడ్డి, చిలుక ప్రవీణ్, నాయకులు జంగిలి స్వామి, ఏళ్ల రాజురెడ్డి, బత్తిని రాజలింగం,నరేష్, కొల్ల వెంకట్రెడ్డి, చల్ల రమేష్ రెడ్డి, ఆరేళ్ల బాస్కర్, ఉత్కం రాజుగౌడ్, ఇజ్జగిరి కరుణాకర్, మానెపల్లి యాదయ్య, పలువురు పాల్గొన్నారు.




## ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం, పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు నోట్ బుక్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నాగరాజు,మాజీ ఉపసర్పంచ్ బైరగోని దామోదర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, వెలుగుల శ్రీనివాస్, కడప రాజు ,ఎలుకల మల్లేష్, దొమ్మట సంజీవులు, స్థానిక కర్ణాకర్ ,కంసాని మధుసూదన్ రెడ్డి ,గురు చరణ్, గుమ్మడి రవీందర్, స్థానిక ఆంజనేయులు , కనకయ్య గోలకొండ బాలరాజ్, నాగిళ్ల తిరుమల ,గొర్రె మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# త్రిబుల్ ఐటీలో మెరిసిన

## పేదింటి ఆణిముత్యం

### నవతరం ఆధ్వర్యంలో ఘన సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలం,జమలాపురం గ్రామానికి చెందిన పాముల లక్ష్మణ్ రావు మరియు సునీత కుమారుడైన వరుణ్ సందేశ్ త్రిబుల్ ఐటీలో సాధించినందుకు నవతరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నవతరం గౌరవ అధ్యక్షులు సామ్యూల్ నవతరం ప్రధాన కార్యదర్శి రమేష్ ఉపాధ్యక్షులు గద్దలశ్రీనివాసరావు, కార్యదర్శి సక్కుర్తి ముత్యాలరావు కుంపటి శ్రీనివాసరావు,ముల్లంగి లాజరు, విజయభాస్కర్రావు,జీవరత్నం,రాబట్టు జమలయ్య,ప్రభాకర్,బొక్క బుజ్జిబాబు,సురేష్,గద్దల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రభుత్వం

మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.మధిర,అంబర్పేట,అల్లినాగారం, ఆత్కూరు,చిలుకూరు, దిడుగుపాడు,ఖమ్మంపాడు, కృష్ణాపురం,మడుపల్లి,మాటూరు పేట,నాగవరప్పాడు,నిదానపురం, రాయపట్నం,రొంపిమల్ల, సిద్ధినేనిగూడెం,సిరిపురం, వంగవీడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 12,75,500 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లడి గోపాలరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ,మువ్వా వెంకయ్య బాబు, పట్టణ కాంగ్రెస్ నాయకులు మైలవరపు చక్రి, ఎండి రహీం, బొల్లెపోగు సత్యానందం, ఆవుల శ్రీను, దూదేకుల జానీ, పుట్టా పుల్లారావు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.




## ఆవాజ్ బహిరంగ సభకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన

### ఆర్.ఎం.పి, మరియు పి.ఎం. పి డాక్టర్లు

మనస్సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 11గద్వాల పట్టణంలో పాత ఎల్ఐసి ఆఫీసులో జరిగిన ఆర్ఎంపి మరియు పి.ఎం.పి డాక్టర్ల సభకు హాజరైన ఆవాజ్ కమిటీ సభ్యులు మైనార్టీ హక్కుల కోసం, లౌకికవాదం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగ రక్షణ కోసం జరుగుతున్న బహిరంగ సభకు సంపూర్ణ మద్దతు ప్రకటించమని కోర గా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రజాస్వామిక విలువల కోసం మత సామరస్యం కోసం లౌకికవాదం కోసం సెక్యులరిజం కోసం తాము కూడా తోడు ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఎంపీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గము వారితోపాటు ఆవాజ్ కమిటీ నాయకులు అతికుర్ రహిమాన్ రాష్ట్ర నాయకులు జబ్బార్, %దీ=ా% రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య, రఫీ, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాలికల ఫుట్ బాల్

## విజేత జట్టు నిజాంబాద్




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 11.గర్ల్స్ జూనియర్ స్టేట్ లెవెల్ 11 వ ఫుట్ బాల్ పోటీలు రామకృష్ణాపూర్ పట్టణం ఠాగూర్ స్టేడియంలో శుక్రవారం ఘనంగా ముగిశాయి. నిజామాబాద్ జిల్లా జట్టు విజేతగా కప్పును కైవసం చేసుకోగా ఖమ్మం జిల్లా జట్టు రెండవ స్థానంలో నిలిచింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ జి. రాజు, రామకృష్ణాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జి. రాజశేఖర్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే క్రీడలతో దేహ ధారుడ్యం పెంపొందుతుందని, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు సాగర్ రెడ్డి, గాండ్ల సమ్మయ్య, ఏఐటీయూసీ నాయకులు అక్బర్ ఆలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం, పనాస రాజు, పిఈటి లు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



కేశంపేట రూరల్,జులై 11:రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మండల కేంద్రంలో దివ్యాంగుల పునరావాస కేంద్ర భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల శుక్రవారం మండల వికాలాంగుల సంఘం అధ్యక్షుడు మైసయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని పేర్కొన్నారు.వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి గతంలో తీసుకురావడంతో భవన నిర్మాణనానికి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.రాబోవు రోజులలో వికాలాంగుల సంక్షేమహానికి ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడావీరేశం,ఏపీఎభగవంతు,సిసిలు నరసింహ,యాదయ్య,నాయకులు శ్రీధర్ రెడ్డి,రావులపెంటయ్య,జంగయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఇద్దరు పంచాయతీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు..!

## సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్..!

రంగారెడ్డి,జులై 11(మన సాక్షి గొంతుక ):విధుల పరంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు గ్రామ పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత గ్రామంలో పారిశుద్ధ్యం ట్రాక్టర్ నిర్వహణ తడిపొడి చెత్త సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు,అదేవిధంగా కందుకూరు మండలం కొత్తగూడ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమాదేవి ఎన్నికల విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించి విధులు నిర్వహించడంలో పూర్తిగా విఫలం చెందినందుకు వీరిద్దరిని సస్పెండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఇకపై జిల్లాలో విధి నిర్వహణలో అధికారులు ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 12 జూలై 2025



## మైనార్టీ ప్రజల హక్కుల కోసం ఏర్పాటు చేస్తున్న

# అవాజ్ బహిరంగ సభ

మన సాక్షి గొంతిక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 11ఏర్పాట్లను తేరు మైదానంలో పరిశీలిస్తున్న అవాజ్ కమిటీ నాయకులు మరియు అఖిలపక్ష కమిటీ నాయకులు జోగులాంబ గద్వాల జిల్లాలో ఈనెల 13వ తేదీన తేరు మైదానంలో జరుగుతున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గద్వాల పట్టణంలో 13 మరియు 14వ తేదీల్లో ఆవాజ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. దేశంలో నానాటికి మతసామరస్యం, లౌకికవాదం, సెక్యులరిజం స్థానంలో మత ఉన్మాదం పెరిగిపోతుందని మతం మానవత్వాన్ని పెంపొందించాలి తప్ప ఉన్మాదాన్ని ప్రేరేపించకూడదని ఈ ఉన్మాదానికి కారణం ప్రభుత్వాలు. గత పది సంవత్సరాలుగా అంతర్లీనంగా వాట్సప్ లో ఫేస్ బుక్ లోను,ఇతర ప్రచార మాధ్యమాలలోను విపరీతమైన రెచ్చగొట్టే ప్రచారం జరుగుతున్నదని దీంతో మతాల మధ్య, మనుషుల మధ్య అంతరాలు చోటు చేసుకుంటున్నయని, మేధావులు మౌనం వహిస్తే విపరీత పరిణామాలు సమాజంలో చోటు చేసుకునే అవకాశం ఉందని ఈ దేశ లౌకికతత్వం, సెక్యులరిజం, మతసామరస్యం భారత రాజ్యాంగంలో పొందుపరచుకుందామని వీటిని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అందుకే 13న జరిగే భారీ బహిరంగ సభకు సుభాష్ చంద్రబోస్ గారి శిష్యురాలైన లక్ష్మీ సెహగల్ గారి కూతురు మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి సుభాషిని అలి గారు, మరియు నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి గారు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు, రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్, ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. గద్వాల జిల్లాలోని ముఖ్యంగా మైనార్టీ సోదరులు, క్రిస్టియన్ మైనార్టీ సోదరులు మరియు ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు, ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని సభను కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జబ్బార్, అతికూర్ రెహమాన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, జేఏసీ నాయకులు మధుసూదన్ బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య, టీపీఎఫ్ శంకర ప్రభాకర్, పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు తాహెర్, కృష్ణారెడ్డి, పి డి ఎస్ యు రాజు, రహమతుల్లా, టవర్ మగ్బూల్, రఫీ, మస్తాన్, షరీఫ్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం

# చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము లేని రేవంత్ సర్కార్

జులై 11 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ కోటా 42 శాతం బిల్లు పార్లమెంటులో ఆమోదింపజేసి, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అలా చేయకుండా రాష్ట్ర మంత్రివర్గం చే ఆర్డినెన్స్ తీసుకువచ్చిన తెలంగాణలోని బీసీలను మరియు అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.హెచ్.ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, యువజన, విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రతి కంఠం శాంతన్ రాజు,చుంచు నాగరాజు, సింగారం మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, కొరటికల్ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గుడ్డేటి శ్రీనివాస్,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుంప పరుశురాములు, సీనియర్ నాయకులు నాతి స్వామి గౌడ్, మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, విద్యార్థి నాయకులు గడ్డం సతీష్, నాతి మల్లికార్జున్, యాట మల్లేష్, ఎర్ర నవీన్ రెడ్డి,గజ్జెల్లి మహేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం

## సమావేశానికి ఇదే మా ఆహ్వానం.



మనస్సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 11శనివారం రోజున జోగులాంబ గద్వాల జిల్లా కి ఇంచార్జిగా వ్యవహరిస్తున్న కుసుమ కుమార్ మరియు ఏఐసీసీ కార్యదర్శి,డాక్టర్ఎస్.ఏ.సంపత్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత టూరిజం హొటల్ నందు ఉదయం 10:30 గంటలకు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం సమావేశానికి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి కుసుమ కుమార్ గారు హాజరవుతారు.కావున గద్వాల నియోజకవర్గంలోని వివిధ స్థాయిల చైర్మన్లు,మాజీ చైర్మన్లు,అన్ని మండలాల, గ్రామాల ముఖ్య నాయకులు,వివిధ పదవుల్లో ఉన్న నాయకులు,యువజన,విద్యార్థి నాయకులు,బ్లాక్ ,మండల అధ్యక్షులు,పెద్ద ఎత్తున పాల్గొనగలరు.

## సొంత నిధులతో రహదారులకు ఇరువైపుల స్వచ్ఛందంగా చెట్లను తొలగించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిమెల శివ యాదవ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి శంకర్పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి అనుబంధ గ్రామమైన కొజ్జగూడ గ్రామానికి వెళ్లే రహదారి ముల్లకంపలతో ఇరువైపులా అల్లుకొని ఉంది. ప్రతినిత్యం ఈ దారిలో ఎంతోమంది ప్రయాణిస్తున్నారు. అంతేకాకుండా దారిన వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు ప్రమాదాల బారినపడకుండా ఉండేందుకు చెట్లను సేవా దృక్పథంతో ఎప్పుడు ముందు ఉండే మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఎలిమెల శివ యాదవ్ శుక్రవారం చెట్లను తొలగించారు. వాహనాలు దగ్గరకు వచ్చేదాకా ఎదురుగా ఏమి వచ్చేది కనబడక ఎన్నో ప్రమాదాలు జరిగాయని గ్రహించిన శివ యాదవ్ నాకెందుకులే అనుకోకుండా సామాజిక బాధ్యతగా తన సొంత నిధులతో జెసిబి సహాయంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చిల్లకంపను తొలగించడం జరిగినది. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ వంతు సహకారంతో ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని శివయాదవ్ కోరారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి శివ యాదవ్ ని పలువురు అభినందించారు. కార్యక్రమంలో హరి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు మరణించిన కుటుంబాలకు ఆర్థిక

# సాయం అందజేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ విషపు ఆకులు తిని మరణించిన 187 గొర్రెలకు ఆర్థిక సహాయం ఇవ్వాలని ఆసిఫాబాద్ కలెక్టర్ కు వినతి అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మారం తిరుపతి యాదవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఫారెస్ట్ చైర్మన్ ఆసిఫాబాద్ జడ్పిటిసి అఖిలభారత యాదవ మా సంఘం జాతీయ కౌన్సిల్ మెంబర్ అరిగెల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గత మూడు రోజుల క్రితం పెంచికలపేట మండలం శిరీష గ్రామంలో అడవికి మేతకు వెళ్ళిన గొర్రెలు విషపు ఆకులు తిని 157 గొర్రెలు మరణించడం జరిగిందని సమాచారం అందగా వారు వెళ్లి పరామర్శించారు,ఇంకా 200 గొర్రెలు అనారోగ్యంతో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మారం తిరుపతి యాదవ్ చిల్లరం పర్వతాలు యాదవ్ దార వేణి రాజు యాదవ్ నాయకులతో కలిసి శుక్రవారం పెంచికల్ పేట మండలం శిరీష గ్రామంలో (జేడ బీరయ్య గొర్రెలు చనిపోయినవి 152),(జడల ఐలయ్యవి 20),(అడ్డు శంకర్ 15),మొత్తం గొర్రెలు 187 అడవిలో విషపు ఆకులు తిని మరణించాయి ఇంకా 250 గొర్రెలు అనారోగ్యంతో ఉన్నాయని తెలిపారు,శిరీష గ్రామ గొర్రె కాపరులకు తీరని లోటుగా భావిస్తూ ఆ కుటుంబాలు దుఃఖిస్తూ ఆవేదన చెందుతున్నారన్నారు,అనంతరం పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ సురేష్ ని కలిసి వారికి వినతి పత్రం అందజేసి దయచేసి అనారోగ్యంతో ఉన్న గొర్రెల కోసం తక్షణమే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి అనారోగ్యం ఉన్న గొర్రెలని కాపాడాలని కోరారు, బాధితులను ఫోను ద్వారా వారి కుటుంబాలతో మాట్లాడుతూ మనో ధైర్యాన్ని ఇస్తూ వారిని పరామర్శించారు,వారికి ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి త్వరగా సహాయం అందే విధంగా చేయాలని కోరారు ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ని కలిసి వారి కుటుంబ పరిస్థితిని వివరించారు,సానుకూలంగా స్పందించిన కలెక్టర్ బాధితులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చరని తెలిపారు.



## కొప్పోల్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు

# షీ టీం అవగాహన సదస్సు

### ముఖ్య అతిథులుగా విచ్చేసిన గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు, షీ టీం ఎస్సై మొహమ్మద్ గౌస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు షీ టీమ్ ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించింది. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.మహిళల రక్షణ కోసం నిత్యం బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా నిఘా ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 8712670235 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు మాట్లాడుతూ అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి, జాగృతి పోలీస్ కళాబృందం ఇంచార్జ్ ఎస్ కే హుస్సేన్ , చంద్రశేఖర్, మురళి కానిస్టేబుల్ జానీ, సత్యం,సైదులు ప్రధానోపాధ్యాయుడు (ఎం ఈ ఓ ) యాదగిరి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి

మనస్సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 11హైదరాబాద్‌లోని లక్డికపుల్ లోని వాసవి క్లబ్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశంల ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు, భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.కార్యక్రమంలో మాల సంఘాల ప్రముఖులు, రాష్ట్రస్థాయి నేతలు, విద్యార్థి, యువజన ప్రతినిధులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సంఘ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోంది. మాల సంఘాలు సుదీర్ఘకాలంగా సాధికారత కోసం పోరాడుతున్నాయి. ప్రభుత్వ విధానాలు అందరికీ సమానంగా ప్రయోజనం కలిగించేలా ఉండాలని కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు అలాగే మాల మహానాడు ద్వారా వచ్చిన ప్రతిపాదనలు, సమస్యలు పై స్వయంగా సమీక్షిస్తానని మంత్రి గారు తెలియజేశారు.గడ్డం వివేక్ వెంకటస్వామిమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## అక్రమ ఇసుక రవాణా

# టిప్పర్ల సీజ్.

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 11 జులై మన సాక్షి గొంతుక ( గంగాధర మధుసూదన్ )గొల్లపెల్లి మండల కేంద్రంలోని సమీపంలో వాహనాలను ఎం కృష్ణ సాగర్ రెడ్డి శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు.మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని,సరైన పత్రాలు లేని వాహనాలను,నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు.అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. రెండు ఇసుకలోడుతో వస్తున్నటువంటి టిప్పర్లు గుర్తించి తనిఖీ చేయగా అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను వాటికీ ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించి తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసామని గొల్లపెల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కె హెచ్ ఆర్



జులై 11 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల మధిర అయిన కాముని గూడెం నివాసి అయిన బీసు శంకరయ్య గౌడ్ అనారోగ్య కారణంగా ఇటీవల మరణించడం జరిగింది,విషయం తెలుసుకుని కే హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు,కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, యువజన, విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రతి కంఠం శాంతన్ రాజు,చుంచు నాగరాజు, సింగారం మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, కొరటికల్ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గుడ్డేటి శ్రీనివాస్,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుంప పరుశురాములు, సీనియర్ నాయకులు నాతి స్వామి గౌడ్, మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, విద్యార్థి నాయకులు గడ్డం సతీష్, నాతి మల్లికార్జున్, యాట మల్లేష్, ఎర్ర నవీన్ రెడ్డి,గజ్జెల్లి మహేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



## కామిక్ రైటింగ్ డ్రాయింగ్ పోటీలో బహుమతులు గెలుపొందిన విద్యార్థినులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థినులకు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలో ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులను కైవసం చేసుకోవడం జరిగింది.ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డైట్ కళాశాల నల్గొండ లో నిర్వహించిన కామిక్ రైటింగ్ డ్రాయింగ్ పోటీలో బహుమతులను గెలుపొందిన విద్యార్థినులు జె .గాయత్రి ,ఎం ఉమా , కె యామిని లు వరుసగా ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులు గెలుపొందడం జరిగినది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పట్టణానికి చెందిన నల్ల ఆంజనేయులు




పుట్టినరోజు సందర్భంగా వారి కుమారుడు నల్ల వినోద్ కుమార్ జనగామ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న గుడిసె వాసులకు పిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేసి ఘనంగా తన తండ్రి జన్మదిన వేడుకలు జరిపించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీంరాజ్ మాట్లాడుతూ జనగామ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములై పుట్టినరోజు జరుపుకుంటున్న నల్ల ఆంజనేయులు కు జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నమన్నారు.కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి నల్ల వినోద్ కుమార్,లక్ష్మణ్ ను అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు అభినందించారు.



# ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

## విద్యార్థులకు ప్రత్యేకంగా చికెన్ మెనూతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ శాసనసభ సభ్యులు డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని భారాస పట్టణ యూత్ అధ్యక్షులు ఉల్లేంగుల సందీప్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ ఆవరణలో ఉన్న అతిథి గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకంగా చికెన్ మెనూతో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఎమ్మెల్యేకి తమ అభిమానాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు,పట్టణ నాయకులు తిప్పారపు విజయ్,చెన్నూరి నవీన్,చిన్నం రాజు,నామిలే కిరణ్,కనికరం టిల్లు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బోనాల పండుగకు ముందస్తు ఏర్పాట్లపై బీఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

మేడిపల్లి/ మన సాక్షి గొంతుక బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్ గారికి విజ్ఞప్తి చేశారు.ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు, శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిశేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు.గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు,యాసారం శ్రీనివాస్, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల నరసింహ, అశోక్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కిరణ్ నాయక్, శంకర్ రావు, పాశం నరేందర్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# పేదవారి సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా కేంద్రంలోని గీతా నగర్ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కడారి ప్రవీణ్ ఆధ్వర్యంలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి విచ్చేసి కొబ్బరికాయ కొట్టి ఇంటి పనులను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు.పేదల సొంత ఇంటి కలను ప్రభుత్వం దశలవారీగా నెరవేరుస్తుందని, అర్హులైన లబ్ధిదారునికి జనగామ నియోజకవర్గంలో ఉన్న ప్రతి పేదలకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి అన్నారు.నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే కుటుంబాలు బాగుంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజు యాదవ్, మల్లారెడ్డి,మేడ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి,రామచందర్,ప్రకాష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డును తవ్వారు నిర్లక్ష్యంగా వదిలేశారు

## ముస్లిం ఐక్య సంఘం మధిర పట్టణ అధ్యక్షులు సయ్యద్ రఫీద్.



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్అండర్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామంటూ బాగున్న రోడ్డును తవ్వేసి నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముస్లిం ఐక్య సంఘ మధిర పట్టణ అధ్యక్షులు సయ్యద రసీద్ అన్నారు.మధిర పట్టణం 13వ వార్డులో అండర్ డ్రైనేజీ పనుల్లో భాగంగా కాంట్రాక్టర్ ఉన్న సీసీ రోడ్డును తవ్వేసి నిర్లక్ష్యంగా వదిలేశారన్నారు.ఈ సీసీ రహదారిపై రాత్రి,పగళ్ళు తేడా లేకుండా ఈ ప్రాంత ప్రజలు,వాహనదారులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు ఉన్న రోడ్లను తవ్వి ప్రజలకు రోడ్డు మార్గం లేకుండా చేయటం ఏమిటి అని ప్రశ్నించారు.ధ్వంసం చేసిన సీసీ రోడ్డును తక్షణమే జాప్యం చేయకుండా సత్వరమే రోడ్డు నిర్మాణాని చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు.



# ఎస్ టి కాలేజీ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:కె ఫిన్ టెక్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పునరుద్ధించబడిన ఎస్ టి కళాశాల హాస్టల్ భవనాని ప్రారంభించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ సందర్భంగా నేరెళ్ల శారద మాట్లాడుతూ... కెఫిన్ టెక్నాలజీ సంస్థ ద్వారా 1.10కోట్ల రూపాయలతో గిరిజన బాలిక వసతి గృహాని సమగ్రంగా పునరుద్ధరణ చేయటం సంతోషించ దగ్గ విషయమాని ఆమె అన్నారు. అమ్మాయిలకు మంచిగా సౌకర్యాలు ఉంటే బాగా చదువు కోటానికి ఉపయోగం ఉంటుందని తెలిపారు. సమాజంను బాగు చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో చేయటం అభినందించదగ్గ విషయం అన్నారు. ఇచ్చిన వస్తువులను కాపాడుకోవాలని తెలిపారు. ఒక్కఅప్పుడు అన్నదానాన్ని గొప్పగా భావించేవారు. నేడు విద్యాదానం చేయటం అనేది కూడా గొప్ప విషయమని పేర్కొన్నారు. మీరందరు ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని బాగా చదివి సమాజానికి ఉపయోగపడాలన్నారు. బయట ప్రైవేటు హాస్టల్ కంటే ప్రభుత్వ హాస్టల్స్ మెరుగ్గా ఉన్నాయన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సదుపాయం కల్పిస్తున్నారు. విష సంస్కృతిని విడాలన్నారు. తారతమ్యాలు లేకుండా అందరికీ విద్య అందుబాటులో ఉండాలని, ప్రతి ఇంటికి విద్యా అందరికీ ఒకే విధంగా ఉండాలని ప్రధానికి , ముఖ్యమంత్రి కి లేఖ రాయాలన్నారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలి. అదేవిధంగా మన వ్యక్తి గత విషయాలు ఎవ్వరికీ చెప్పకూడదు, షేర్ చెయ్యద్దు అన్నారు. బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేఫిన్ టెక్నాలజీ హెచ్ఆర్ సంజయ్ పుత్రన్ , ఎస్సీ కమిషన్ సెక్రటరీ పద్మజ, డి టి డి ఓ రమాదేవి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథరెడ్డి, చైర్మన్ మంకాల కరుణాకర్ , మాజీ జెడ్పిటిసి భూపతి గల్లా మహిపాల్, ఈసీ శేఖర్ గౌడ్ మామ, ఏదుల పాండురంగారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ , సుశీల, వెంకటేశ్వర్లు, రామారావు, ప్రవీణ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పొలానికి వేసుకున్న కంచెను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: పోచారం గ్రామంలో పొలానికి అడ్డుగా వేసుకున్న కంచెను ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరింపైన చర్యలు తీసుకోవాలని, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళ్తే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో మా యొక్క సర్వే నెంబరు 196 లో గల భూమికి అడ్డుకంచె 26 కడీలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయంపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో డోర్న కృష్ణ రెడ్డి తండ్రి పెంటా రెడ్డి వయసు 73 సంవత్సరాలు రిటైర్డ్ టీచర్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మా పొలం కు వేసుకున్న కంచెను ధ్వంసం చేశారని వంశమైన కడ్డీలు విలువ సుమారుగా 40,000/- నుంచి 50,000/- వరకు ఉంటుందని, ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు తాగిన మైకంలో చేసినట్లు పక్కన ఉన్న మద్యం బాటిల్లను ఆధారంగా అర్థమవుతుందని, నాకు జరిగిన ఈ అన్యాయానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి




స్టేషన్ ఘన్‌పూర్, జూలై 11, (మన సాక్షి గొంతుక) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. చిల్పూరు మండలంలోని పల్లగుట్ట ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని కోల సాయిప్రియ జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 26 నుంచి 28 వరకు నారాయణపేటలో జరిగిన సబ్ జూనియర్ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సాయిప్రియ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. బీహార్ లో జరగబోయే జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనడానికి వెళుతున్న సాయి ప్రియకు శ్రీధర్ రావు ఆర్థిక సహాయం అందజేశారు. పల్లగుట్ట గ్రామస్తులు,సాయి ప్రియ కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పి వెంకటేశ్వర్లు, దేవ్ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పొట్లపల్లి శ్రీధర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యే పల్లా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఎమ్మెల్యే ప్రజా బంధువుడు అభివృద్ధి ప్రదాత అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా హైదరాబాదులో వారి నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించి స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానంతో ఇంత దూరం వచ్చి శుభాకాంక్షలు తెలియజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటున్నామని, వారి నాయకత్వంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చేస్తూ రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.



# ఇందిరమ్మ రాజ్యమంటే ఇదే...

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ప్రతి పేదవారికి ఇల్లు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట పట్టణంలో లబ్ధిదారుడైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జంగిటి సిద్ధులు కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా సందీప్, ఈదులకంటి వెంకట్ రెడ్డి, గుర్రపు బాలరాజు, యాదగిరి, దిడిగా రమేష్, దేవరకొండ రమేష్, అవధూత శ్రీనివాస్, వడ్డేపల్లి వెంకట్ రెడ్డి, తమ్ముడి మహేందర్, అట్లా నర్సిరెడ్డి జంగిటి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.